క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మ శాస్తా దేవాలయంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో గణపతి హోమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చనలు జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో దీనిపై అధికారులతో బుధవారం సమీక్షించారు. జూలై ఒకటి నుంచి నెల రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు. అర్హులకు సంక్షేమ పథకాలు చేరక పోయినా, సచివాలయాల సేవల్లో సమస్యలు ఉన్నా తెలుసుకొని పరిష్కరించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎచ్చెర్ల మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ సత్యానారాయణ, ఈవోపీఆర్డీ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఎంఈవో–2 బాధ్యతల స్వీకరణ



శ్రీనివాసరావును సన్మానిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఎంఈవో–2గా నియమితులైన ముల్లు శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎంఈవో–1 అరసాడ రవి, మండల ఉపాధ్యాయ సమాఖ్య సభ్యులు మజ్జి మదన్‌మోహన్, బోనేల గౌరీశ్వరరావు, ఎందువ వెంకటరమణ, చీర రాము, కాయల రమేష్, కిల్లారి వెంకటరమణ, రామరాజు, కోనా నారాయణప్పడు ఉన్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

లావేరు: శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గిరిధర్ అన్నారు. అదపాక హైస్కూల్‌లో జేవీవీ ఆధ్వర్యంలో శాస్త్రీయ సమాజాన్ని నిర్మిద్దాం పోస్టర్లను ఆవిష్కరించారు. హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ, అదపాక హైస్కూల్ హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, ఎస్‌ఎల్‌టీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంగనాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

లావేరు: తామాడ హైస్కూల్‌లో 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు లక్ష్మి, జగన్, మహేశ్వరీలను బుధవారం సత్కరించారు. వీరికి మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు, హెచ్‌ఎంఅన్నపూర్ణ పతకాలు, సర్టిఫికెట్లు, నగదు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ కోరాడ వల్లప్పడు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఆశోక్, నాయకుడు పాలిశెట్టి మల్లిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



సాయికి మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి. లాల్ కర్

శ్రీకాకుళం అర్బన్: జిల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ అన్నారు. అంతర్జాతీయ యోగాడే సందర్భంగా శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ ప్రతినిధి సాయికి మెమెంటో అందజేసి అభినందించారు. సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యసాయి, డాక్టర్ ప్రియాంక, శివప్రసాద్ ఉన్నారు.

ఒంటికి యోగా మంచిదేగా..

• ఊరూరా అంతర్జాతీయ యోగా దినోత్సవం





శ్రీకాకుళం పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ తదితరులు. ఆసనాల్లో వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో సామూహిక యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో యోగాక్షర రూపంలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్‌ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల యోగాసనాలు



లావేరులో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్: పి.ఎస్.ఎన్.ఎం. హైస్కులో యోగాసాలు వేస్తున్న విద్యార్థులు



శ్రీకాకుళం కల్చరల్: పెద్దమందిరంలో మాట్లాడుతున్న యోగాచార్య రామారావు



రణస్థలం: ఎంపీడీవో కార్యాలయంలో యోగాసనాలతో కలిగే ప్రయోజనాలు వివరిస్తున్న సుజనానాయుడు



శ్రీకాకుళం కల్చరల్: ఎన్‌సీఎస్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



రణస్థలం:పైడిభీమవరంలో యోగా దే వేడుకలు

ఎచ్చెర్ల క్యాంపస్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం పరిధిలోని విద్యా సంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రిపుల్ ఐటీలో, బీఆర్‌ఏయూ యోగా ఫిట్‌నెస్ విభాగంలో, వర్సిటీ ఇంజినీరింగ్ విభాగంలో, పొన్నాడ కేజీబీవీలో, ఎచ్చెర్ల వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజీ, శివానీ ఇంజనీరింగ్‌కాలేజీతోపాటు పాటు పలు విద్యా సంస్థల్లో యోగా దినోవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యోగాసనాల ప్రాధాన్యాన్ని వివరించారు.

- లావేరు: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తోందని యోగా కన్వీనర్ కోరాడ వాసుదేవరావు, లావేరు గ్రంథాలయం ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. గ్రంథాలయంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యోగా కన్వీనర్, గ్రంథాలయాధికారి శిరస్సాసనం, శవాసనం, మయూరాసనం వేసి వీటి ప్రాధాన్యం వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.
- రణస్థలం: యోగాతో మానసిక, శారీరక ఒత్తిళ్లను జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని యోగా శిక్షకురాలు పి.సుజనానాయుడు అన్నారు. రణస్థలం ఎంపీడీవో కార్యాలయంలో యోగా డే వేడుకలో ఆమె పాల్గొన్నారు. పైడిభీమవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెడ్డీస్ ఫౌండేషన్ అధ్వర్యంలో, రణస్థలం ఆదర్శ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఆర్‌వీ రమణమూర్తి, రెడ్డీస్ పరిశ్రమ కార్పొరేట్ వ్యవహారాల లీడ్ అధికారి కేవీఎస్‌ఎన్ రాజు, హెచ్‌ఆర్ మేనేజర్ దీపక్, ప్రిన్సిపాల్ కె.శ్రీధర్, హెచ్‌ఎం టి.శోభారాణి తదితరులు ఉన్నారు.
- శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యువ టూరిజం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురువు పి.వైకుంఠరావు పర్యవేక్షణలో విద్యార్థులు ఆసనాలు వేశారు. మేథస్సుని, శరీరాన్ని ఎల్లప్పుడూ చైతన్యపరిచేది యోగా మాత్రమేనని యోగా గురువు అన్నారు. ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి, పీడీ ఎం.వెంకటరావు పాల్గొన్నారు.
- పాలకొండ రోడ్డులోని సత్యసాయి సేవా సమితి పెద్దమందరం మేడపై యోగా దినోత్సవం జరిగింది. యోగా గురువు రామారావు మాట్లాడుతూ.. ఒంటికి యోగా చాలా మంచిదన్నారు. యోగా గురువులు నాగేశ్వరరావు, వల్లురి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
- పీఎస్‌ఎన్‌ఎం హైస్కూల్‌లో సూర్యప్రణవ పతంజలి యోగా కేంద్రం అధ్యక్షురాలు తంగి స్వాతి, యోగా గురువులు ఎం.వి.రామారావు, మావూరు నాగేశ్వరరావు, శిక్షకురాలు రమ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, గొండు శంకర్, రిటైర్డ్ సెషన్స్ జిల్లా జడ్జి పప్పల జగన్నాథరావు, ఎఫ్‌సీఐ ఆఫీసర్ జాయ్‌కుమారి, రిటైర్డ్ ఎమ్మార్వో వివేకానంద, సూర్యపతంజలి యోగా విద్యాసంఘం కార్యదర్శి సూరంపల్లి సుధారాణి పాల్గొన్నారు.
- శ్రీకాకుళం కల్చరల్: రోజూ ధ్యానం చేయకపోతే, ప్రతికూల శక్తి, అశాంతితో పాటు అన్ని రకాల చెత్తను మోయవలసి వస్తుందని ఆర్ట్ ఆఫ్‌లివింగ్ సీనియర్ టీచర్లు దేసూళ, సురేంద్ర, కింతలి గోవింద్ అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా కాలేజీ రోడ్డులో ఉన్న స్టేట్‌బ్యాంకు (ఏడీబీ)లో యోగధ్యాన అవగాహన కార్యక్రమం జరిగింది.

ఆరోగ్య యోగం.. ఆనంద భాగ్యం

శ్రీకాకుళం కల్చరల్: యోగాతో మానసిక, శారీరక ఒత్తిళ్లను జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుష్ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు సందీప్, చిన్నబాబు, సుధారాణి సమక్షంలో పలువురు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ మురళీకృష్ణ, డీఈఓ తిరుమల చైతన్య, మెప్మా పీడీ కిరణ్, డీఎంహెచ్‌ఓ బి.మీనాక్షి, ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్, యువజన సర్వీసుల శాఖ సీఈఓ బి.వి.ప్రసాదరావు, ఎస్పీఓ తారకరత్న, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీధర్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా సమన్వయకర్త ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

యోగా అంతర్భాగం కావాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: నిత్య జీవితంలో యోగా అంతర్భాగం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కోర్టులో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు దక్షిణామూర్తి న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బందితో యోగాసనాలు వేయించారు. జిల్లా అదనపు న్యాయమూర్తులు కె.శ్రీదేవి, భాస్కరరావు ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.


- శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆస్పత్రి.. బొల్లినేని మెడిస్కిల్స్‌లో యోగా దినోత్సవం జరిగింది. విద్యార్థులు ఆసనాలతో ఆకట్టుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.లక్ష్మీలలిత, మెడికల్ సూపరింటెండెంట్ పద్మరాజు, డాక్టర్ సంజీవరావు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలకు అనుకుని ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీడీ డాక్టర్ మంతిన వాసుదేవ ఆచారి నేతృత్వంలో యోగా అక్షర రూపంలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.
- గార: మండలంలోని పోర్టు కళింగపట్నం బుద్ధా పాఠశాలకు చెందిన యువ టూరిజం క్లబ్ సభ్యులు ప్రత్యేక యోగాసనాలను ప్రదర్శించారు. యోగా గురువు ఎం.రాంబాబు చే విద్యార్థులు యోగా చేశారు. చైర్మన్ ఎర్రన్న, సర్పంచ్ బి.లలిత పాల్గొన్నారు.



శ్రీకాకుళం పాత బస్టాండ్: యోగా చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు



శ్రీకాకుళం రూరల్: జెమ్స్‌లో యోగాసనాలు వేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం న్యూకాలనీ: యోగా అక్షర రూపంలో విద్యార్థులు



గార:బుద్ధా పాఠశాల విద్యార్థుల యోగా విన్యాసాలు

రైతు సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్

జి.సిగడాం: రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుండడంతో చూసి ఓర్వలేని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని..వీటిని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. నాగులవలస, పెంట గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఖరీఫ్ సీజన్ వస్తే విత్తనాల కోసం రైతులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. మండల కేంద్రాలకు వెళ్లి బస్తా విత్తనాల కోసం ఎండ, వానను లెక్క చేయకుండా క్యూలో ఉండేవారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రైతు ఇంటి వద్దకే విత్తనాలు, ఎరువులు చేరుతున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఆబోతుల జగన్నాథం, పున్నాన అక్కలనాయుడు ఉన్నారు.

పరామర్శ

పెంట గ్రామ సర్పంచ్ పున్నాన సోనియా అత్తయ్య మక్క సీతారామలక్ష్మి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ పరామర్శించారు. ఆయన వెంట మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, నాయకులు పున్నాన అక్కలనాయుడు, కర్రి వైకుంఠేశ్వరావు, బత్తుల చంద్రశేఖర్ తదితరులున్నారు.

పూర్వ ప్రాథమిక విద్య పక్కాగా నిర్వహించాలి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక (ప్రీ స్కూల్) విద్య పక్కాగా నిర్వహించాలని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సి.హెచ్.కామాక్షి సూచించారు. బుధవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సారవకోట, జలుమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొత్తగా జలుమూరు మండలం సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టులో చేర్చారని, రెండు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలన్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని సూచించారు. వచ్చే నెల నుంచి గర్భిణులు, బాలింతలకు టీహెచ్‌ఆర్ అందజేయనున్నారని, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించేలా చూడాలన్నారు.

అజొల్లా వినియోగం తప్పనిసరి



అజొల్లా తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: వరిపంట సాగులో అజొల్లా తప్పనిసరిగా వినియోగించాలని ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు రీసోర్స్‌పర్సన్ సువ్వారి సన్యాసిరావు అన్నారు. ఎచ్చెర్లలో అజొల్లా ఉత్పత్తి మదర్ ఫిట్ తయారీపై రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొయ్యిలో టార్పన్ వినియోగించి నీరు నిల్వ ఉంచి ప్రతి రైతు అజొల్లా ఉత్పత్తి చేయాలని సూచించారు. వరి సాగు సమయంలో అజొల్లా పొలంలో వేయటం వల్ల పొలం మొత్తం వ్యాపిస్తుందన్నారు. కలుపు నియంత్రణతో పాటు, భూసారం పెంచుతుందని, నత్రజని ఎరువు వినియోగం లేకుండా సాగుసాధ్యమని వివరించారు. ప్రతి రైతు ఖరీఫ్ సీజన్‌లో అజొల్లా వినియోగించాలని సూచించారు. ఎకరం పొలంకు నాలగు నుంచి ఆరు కేజీల మధ్య అజొల్లా సరిపోతుందన్నారు. కార్యక్రమంలో రీసోర్సు పర్సన్లు మెట్ట ధనుంజయ, శ్రీదేవి, మీన, హరేరామ, ప్రసాద్, సత్యవతి పాల్గొన్నారు.

పశుబీమాపై అవగాహన



పశుబీమా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

లావేరు: వైఎస్సార్ పశుబీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బెజ్జిపురం పశువైద్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి.లావణ్య అన్నారు. అదపాక గ్రామంలోని ఆర్‌బీకేలో పశుబీమాపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు, అనారోగ్య సమస్యలు, ప్రమాదాలతో పశువులు, గొర్రెలు, మేకలు మరణిస్తే సంబంధిత యజమానులు నష్టపోతుంటారన్నారు. అలాంటి వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రీమియం చెల్లించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశుబీమా కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, అదపాక ఎంపీటీసీ సభ్యుడు గంట్యాడ సత్యం, వెటర్నరీ అసిస్టెంట్ గణపతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.శ్రీను పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

గార: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని నగరాలపేట సర్పంచ్ తమ్మినేని మౌనికారాణి అన్నారు. తల్లిదండ్రుల కమిటీతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1906 సంవత్సరంలో ఏర్పడిన పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తమ్మిన అప్పలరాజు, గిన్ని అప్పలరెడ్డి, మజ్జి ధర్మారావు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం



సమావేశంలో ఆర్డీవో శాంతి తదితరులు

శ్రీకాకుళం రూరల్: వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీనాటికి 18 ఏళ్ల నిండినవారంతా ఓటర్‌గా నమోదు చేయించుకోవాలని ఆర్డీవో బొడ్డేపల్లి శాంతి అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో శ్రీకాకుళం తహసీల్దార్ ఎన్.వెంకట్రావు అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల అధికారి వార్షిక ఎన్నికల జాబితాను విడుదల చేశారన్నారు. దీనికి అనుగుణంగా జూలై 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకూ బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి జాబితాలను పరిశీలన చేస్తారన్నారు. అక్టోబర్ 17న సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేపడతామన్నారు. పటిష్టమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

స్టాంపు డ్యూటీ నిధులు విడుదల చేయాలని వినతి



సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచులు

రణస్థలం: పంచాయతీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీ, సీనరేజ్ నిధులను తమ ఖాతాల్లో జమ చేయాలని సర్పంచులు కోరారు. ఈ మేరకు రణస్థలం సబ్ రిజిస్ట్రార్ పి.వేణుకు రణస్థలం, లావేరు మండలాలకు చెందిన సర్పంచులు బుధవారం వినతి పత్రం అందజేశారు. సర్పంచులు పిన్నింటి భానోజీనాయుడు, దేశెట్టి తిరుపతిరావు, శ్రీరాములు, ఆకుల రవి, కలిశెట్టి రామారావు, బాలి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

జగన్నాథస్వామికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలో వేంకటేశ్వరస్వామి అవతారంలో జగన్నాథుడు



మొండేటివీధిలో మత్స్యవతారంలో స్వామివారు



పాండ్రంగివీధిలో రామావతారంలో జగన్నాథుడు

శ్రీకాకుళం కల్చరల్: జగన్నాథ రథోత్సవంలో భాగంగా స్వామి వారికి బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. గుజరాతీపేటలోని ఆలయంలో స్వామిని వేంకటరమణమూర్తిగా అలంకరించారు. ఆలయ అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యంలో భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. అలాగే పాండ్రంగివీధిలోని శ్రీరామమందిరంలో జరుగుతున్న ఉత్సవాల్లో స్వామిని రామావతారంలో అలంకరించారు. మొండేటివీధి షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో లలితా సహిత శివ కామేశ్వర స్వామి ఆలయ స్వామివారిని మత్స్యవతారంలో అలంకరించారు.



లావేరు: మురపాకలో పూజలందుకుంటున్న స్వామివారు

లావేరు: మురపాక గ్రామంలో జగన్నాథస్వామి యాత్ర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మురపాక, చినమురపాక, చిన్నయ్యపేట, గుంటుకుపేట, పీబీనగర్, సీహెచ్ అగ్రహారం గ్రామాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారికి పురోహితులు తిరువీధి నిర్వహించారు.

సేవారంగంలో అభివృద్ధి చెందాలి



గోపాలరావును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం: నూతనంగా ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళం సేవా రంగంలో అభివృద్ధి చెందాలని లయన్స్ 316–ఏ గవర్నర్ ఎ.గోపాలరావు అన్నారు. అరసవల్లిలోని క్లబ్ కార్యాలయాన్ని గోపాలరావు నేతృత్వంలోని బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన క్లబ్‌కు తమ సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎస్.ఎస్.వి.ప్రసాద్ (హరిక ప్రసాద్) మాట్లాడుతూ.. పేదలకు సేవే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడు ఆదుకుంటామన్నారు. అనంతరం గోపాలరావును సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వి.జగన్నాథనాయుడు, జోనల్ చైర్మన్ సీహెచ్ కృష్ణమోహన్, శోభారాణి, అప్పలనాయుడు, బాలగాంధీ, శ్రీనివాస్, హరిక, గణపతి, నాయుడు పాల్గొన్నారు.